అంగన్వాడి రాష్ట్ర కమిటీకి జిల్లా నుండి ముగ్గురు

చిత్తూరు అర్బన్: అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీకి చిత్తూరు జిల్లా నుండి ముగ్గురు ఎంపికయ్యారు. రెండు రోజులపాటు గుంటూరులో 25, 26 తేదీల్లో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలు రెండు రోజులపాటు జరిగాయి. ఈ మహాసభల్లో చిత్తూరు జిల్లా నుండి రాష్ట్ర కమిటీకి షకీలా, లలిత, సెల్వి ఎంపికయ్యారు. చిత్తూరు జిల్లాలో అంగన్వాడి కార్యకర్తలు, సహాయకుల సమస్యలపై పోరాటాలను ఉధృతం చేయనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. అంగన్వాడీలకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

రాజ్యాంగ హక్కులు తెలుసుకోవాలి : జడ్జి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్, యంత్రాంగం

ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువల గురించి విద్యార్థులలో అవగాహన పెంచడానికి రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నామని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ. కరుణ కుమార్ పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక జిల్లా న్యాయ సేవ భవనంలో రోప్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ధన శేఖర్‌తో కలసి రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు, పారా లీగల్ వలంటర్‌లకు భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. రోప్ స్వచ్ఛంద సంస్థ ద్వారా విద్యార్థులకు నోట్ బుక్స్ ను పంపిణీ చేశారు. అనంతరం ఆర్ కె యం లా కళాశాల నందు ప్రిన్సిపాల్ జనార్దన్ రెడ్డితో కలసి నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ లా విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాల గురించి అవగాహన కల్పించాలన్నారు పేద ప్రజలకు న్యాయం చేసేందుకు ముందుకు రావాలన్నారు.

నెహ్రూ యువ కేంద్రం చిత్తూరు ఆధ్వర్యంలో జాతీయ రాజ్యాంగ దినోత్సవం శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో జరిగింది. విద్యార్థులకు వక్తృత్వ పోటీలను నిర్వహించారు. నెహ్రూ యువకేంద్ర జిల్లా యువజన అధికారి బి.ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పౌరహక్కులు, చట్టాల గురించి తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.మోహన్‌రెడ్డి, సిబ్బంది కోమల, జిబిరెడ్డి పాల్గొన్నారు. విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు.

రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు : కలెక్టర్

'దేశ పౌరులుగా మనమందరం రాజ్యాంగ దినోత్సవాన్ని గుర్తుంచుకుని గర్వించాలి' అని జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్ తెలిపారు. శనివారం జిల్లా సచివాలయం లోని గ్రీవెన్స్ హాల్ నందు జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డా. బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమము లో జెసి డా.ఎస్.వెంకటేశ్వర్, డిఆర్ఓ ఎన్. రాజశేఖర్, ట్రైనింగ్ కలెక్టర్ మేఘ స్వరూప్, కలెక్టరేట్ ఏఓ కులశేఖర్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ ప్రస్తావన ప్రతిజ్ఞను కలెక్టర్ తో పాటు జె సి, డి ఆర్ ఓ, ట్రైనీ కలెక్టర్, కలెక్టరేట్ సిబ్బంది చదివారు. ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

రాజ్యాంగ విలువలు కాపాడుకోవాలి

జెడ్పి వైస్ చైర్మెన్

ప్రపంచ రాజ్యాంగాలన్నింటి కన్నా భారత రాజ్యాంగం అత్యంత ముఖ్యమైనదని, రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మననం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, రాజ్యాంగ హక్కులు విలువలు కాపాడే విధంగా అందరూ నడుచుకోవాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ధనంజయ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా పరిషత్ స్థాయి సంఘాల సమావేశాల సందర్భంగా రాజ్యాంగ దినం రావడం ఈ సందర్భంగా ఉద్యోగులందరూ రాజ్యాంగ దినం గురించి ప్రస్తావించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత భారత రాజ్యాంగాన్ని రచించుకొనేందుకు డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో సభ్యులుగా బిఆర్ అంబేద్కర్ మరికొందరు 1947 ఆగస్టు 14 రాత్రి సమావేశమై భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని నిర్ణయించడం జరిగింది. ఈ సందర్భంగా 136 సార్లు రాజ్యాంగ కమిటీ సమావేశం జరిపి 1949, నవంబర్ 26వ తేదీన భారత రాజ్యాంగాన్ని ప్రకటించడం జరిగిందన్నారు.

భారత రాజ్యాంగ నిర్మాతకు పులువురి నివాళి

72వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని అధికారులు, రాజకీయ పార్టీల నేతలు, దళిత, విద్యార్థి సంఘాల నేతలు స్థానిక దర్గా సర్కిల్‌లోని అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వాలు రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్నాయంటూ దళిత సంఘాల నేతలు ప్రభుత్వాల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గ అధ్యక్షులు ప్రభుతేజా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ విలువలు తుంగలో తొక్కి ప్రజల హక్కులను హరిస్తున్నాయన్నారు. నాటి అంబేద్కర్ స్ఫూర్తిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో సురక్షిత నీరు

డిసెంబర్ చివరికి విద్యుత్ కనెక్షన్లు
రోడ్లు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు
'స్టాండింగ్' కమిటీ సమీక్షలో జెడ్పి చైర్మెన్

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్

జిల్లాలో సచివాలయాల భవన నిర్మాణాలు, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్, రైతు భరోసా కేంద్రాల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని, గ్రామీణ నీటి సరఫరా కార్యక్రమంలో చేపట్టిన పనులను వేగవంతం చేసి నీటిని ప్రజలకు అందించాలని, డిసెంబర్ 31 లోపల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను మంజూరు చేయాలని, దెబ్బతిన్న రోడ్లను మరమ్మతులు చేసి సిద్ధం చేయాలని జిల్లా పరిషత్ చైర్మన్, స్టాండింగ్ కమిటీ ఒకటి, ఏడు కమిటీల చైర్మన్ అయిన గోవిందప్ప శ్రీనివాసులు అన్నారు. శనివారం సాయంత్రం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్ లో ఒకటి మరియు ఏడు స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది. పంచాయతీరాజ్ అధికారులు మాట్లాడుతూ చిత్తూరు జిల్లాకు 524 గ్రామ సచివాలయాలు, 506 రైతు భరోసా కేంద్రాలు,351 వైయస్సార్ ఆరోగ్య కేంద్రాలు, 153 పాలసీకలీకరణ కేంద్రాలు, 142 వైఎస్ఆర్ డిజిటల్ లైబ్రరీలు, 33 ప్రధానమంత్రి యోజన కార్యక్రమాలు, 472 రూరల్ రోడ్డు కనెక్టివిటీ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా శాంతిపురం, రామసముద్రం, ఏర్పేడు మండలాలలో అనుమతులు కావాలనీ పనులను వేగవంతం చేయాలనీ కోరారు. డిసెంబర్ 31 నాటికి వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను ఇవ్వడం జరుగుతుందనీ 45 గ్రామాలకు సంబంధించి కేంద్రం అనుమతి కావాల్సి ఉందని ఎంపీలు సాధించేందుకు కషి చేస్తున్నారనీ తెలిపారు. రోడ్లు భవనాల శాఖ ద్వారా చిత్తూరు జిల్లా 74 పనులు మంజూరు అయ్యాయని, ఇందులో 59 పనులు పూర్తి అయ్యాయని, మరో పన్నెండు పనులు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా బైరెడ్డిపల్లి జెడ్పిటిసి కేశవులు మాట్లాడుతూ విరుపాక్షిపురానికి వెళ్లే నూతన రోడ్డు మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో జడ్పీ సి ఈ ఓ ప్రభాకర రెడ్డి పాల్గొన్నారు.

డిఆర్‌డిఎ ఆర్థిక సాయం

శనివారం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్ లో ఆరవ స్థాయి సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ 2, జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ ఆరవ సంఘం చైర్మన్ రమ్య మాట్లాడుతూ విదేశీ విద్యాదీవెన కోసం ప్రభుత్వం అందజేయనున్న ప్రోత్సాహంతో పాటు దివ్యాంగుల కోసం మోటార్ వాహనాలను పంపిణీ చేయనున్నారని తెలిపారు. స్టాండింగ్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో నాటు సారా కేసులకు సంబంధించి 105 మంది ఉన్నారని, వారికి ఎస్సీ కార్పొరేషన్, డిఆర్డిఏ సంయుక్త ఆధ్వర్యంలో వారికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించి వారిలో మార్పు తీసుకురావడానికి ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ సమావేశంలో ప్రభాకర్ రెడ్డి, ఐసిడిఎస్ స్టాండింగ్ కమిటీ చైర్మన్ భారతి, జడ్పిటిసి సభ్యులతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత

రాష్ట్ర ప్రభుత్వం పిల్లలు, మహిళల ఆరోగ్యం పట్లఅత్యంత శ్రద్ధ తీసుకుంటుందని స్థాయి సంఘ సమావేశాల్లో ఐదో సంఘం అయిన మహిళ సంక్షేమ స్థాయి సంఘ సమావేశం నిర్వహించారు. ఐసిడిఎస్ జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ చైర్మన్ భారతి మాట్లాడుతూ మహిళల్లో అనిమియా వంటి వ్యాధులు ఉన్నవారికి ప్రత్యేక ఆహారంతో పాటు వైద్యం కల్పించబడుతుందన్నారు.

హౌసింగ్‌లో మనమే మొదటి స్థానం

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్

హౌసింగ్‌లో చిత్తూరు జిల్లా మొదటిస్థానంలో ఉందని జడ్‌పి ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు తెలిపారు. శనివారం సాయంత్రం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో రెండవ స్థాయి సంఘం సమావేశం చైర్మన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా గ్రామీణ అభివద్ధి,నీటి యాజమాన్య సంస్థ, గహ నిర్మాణ శాఖ, పరిశ్రమల శాఖ జిల్లా అభివద్ధి కోసం ఎంతగానో కషి చేస్తున్నాయని జిల్లా పంచాయతీ, మార్కెటింగ్, పౌరసరపరాలుశాఖ ప్రజల నిత్యావసరాల పంపిణీ చేయడం జరుగుతోందని అన్నారు. గృహనిర్మాణ పనులలో చిత్తూరు జిల్లా మొదటి స్థానంలో వుందని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో వేగవంతంగా పనులు జరుగుతున్నాయని హౌసింగ్ పిడి పద్మనాభం అన్నారు. .గ్రామాలలో ఇ ళ్లు నిర్మించుకున్న స్థలాలకు హక్కు కల్పించేందుకు స్వామిత్వ సర్వే కార్యక్రమం జరుగుతోందని జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మి అన్నారు.

న్యాయవ్యవస్థను కించపరిస్తే ఊరుకోం

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్

తెలుగుదేశం, జనసేన పార్టీల నేతలు న్యాయవ్యవస్థను కించపరిచేలా మాట్లాడటం సరికాదంటూ శనివారం స్థానిక కలెక్టరేట్ ఎదుట వైకాపా లీగల్‌సెల్ నేతృత్వంలో న్యాయవాదులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా లీగల్ సెల్ అధ్యక్షులు సూర్యప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ టిడిపి అధినేత, జనసేన అధినేతలు రాజ్యాంగ వ్యవస్థను కించపరిచేలా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. టిడిపి మాజి ఎంఎల్‌సి న్యాయవ్యవస్థను తక్కువ చేసి మాట్లాడటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. పోలీసులు, న్యాయవ్యవస్థ రాజ్యాంగరలో భాగమనే విషయాన్ని గుర్తించుకోవాలని సూచించారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతి చేశారు. న్యాయవాది చంద్రశేఖర్ పాల్గొన్నారు.

'గడప గడపకూ' అర్జీలను అప్లోడ్ చేయండి : జిల్లా కలెక్టర్

చిత్తూరు అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అందిన అర్జీలను ఎప్పటి కప్పుడు అప్లోడ్ చేసి పనుల అనుమతుల కోసం అంచనాలతో పంపాలని జిల్లా కలెక్టర్ యం.హరి నారాయణన్ తెలిపారు. శనివారం రాత్రి జిల్లా కలెక్టర్ ట్రైనీ కలెక్టర్ వై. మేఘస్వరూప్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గడప గడప కు మన ప్రభుత్వం -పనులకు సంబంధించి సిపిఓ ఉమాదేవి, జడ్పీసీఈఓప్రభాకర్ రెడ్డి, పిఆర్ ఎస్ ఈ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్ డబ్ల్యుఎస్ ఎస్ఈ నాగజ్యోతి, పబ్లిక్ హెల్త్,ఎంపీడీ ఓ లు మున్సిపల్ కమిషనర్లలతో సమీక్ష నిర్వహించారు.

తాగునీటి కనెక్షన్లు త్వరగా ఇవ్వండి

చిత్తూరు అర్బన్ : రక్షితమంచినీటిని ప్రజలందరికీ అందించాలనే ఉద్దే శంతో రాష్ట్ర ప్రభుత్వం జల జీవన్ మిషన్ కింద ఇంటింటికి కుళాయి కనెక్షన్ అందించే ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ యం.హరినారా యణన్ ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ ఈ నాగ జ్యోతి, సంబంధింత అధికారులను ఆదేశించారు. శనివారం రాత్రి జిల్లా కలెక్టర్, ట్రైనీ కలెక్టర్ వై.మేఘస్వరూప్ తో కలసి వీడియో కాన్ఫ రెన్స్ ద్వారా ఆర్ డబ్ల్యూఎస్ అధికారు లతో సమీక్ష నిర్వహించారు. కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ లకు సంబంధించి రూ.273 లక్షలతో 91పనులు మంజూరు కాగా 85 పనులు పురోగతిలో ఉన్నాయని కలెక్టర్‌కు వివరించారు.

ఆదర్శవంతంగా డంపింగ్ యార్డ్ : కమిషనర్

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్

చిత్తూరు నగరపాలక సంస్థకు చెందిన డంపింగ్ యార్డ్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని నగర కమిషనర్ డా. జె అరుణ ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. కమిషనర్ శనివారం ఉదయం సంతపేటలోని నగరపాలక డంపింగ్ యార్డ్ ను పరిశీలించారు. డంపింగ్ యార్డ్ లో చేపడుతున్న కంపోస్ట్ ఎరువు తయారీ యూనిట్ ను తనిఖీ చేశారు. కంపోస్ట్ యూనిట్ ను పక్కాగా నిర్వహించాలని, సామర్థ్యాన్ని పెంచాలన్నారు. డంపింగ్ యార్డ్ లోని ప్లాస్టిక్ వస్తువులను ముక్కలుగా కత్తిరించే షెడ్డులను పరిశీలించారు. "మేకింగ్ బెస్ట్ అవుట్ ఆఫ్ ది వేస్ట్" కింద గాజు సీసాలతో, ప్లాస్టిక్ డబ్బాలతో చేపట్టిన వివిధ రకాల నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం డంపింగ్ యార్డ్ లో సాగు చేస్తున్న పంటలను పరిశీలించి అధికారులకు మార్గ నిర్దేశం చేశారు. డంపింగ్ యార్డ్ ను సుందరవణంగా మార్చాలని, ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని శానిటరీ ఇన్స్పెక్టర్ చిన్నయ్య ఆదేశించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ లోకనాథం పాల్గొన్నారు.

'విజయం'లో సైన్సు కాంగ్రెస్ సదస్సు ప్రారంభం

చిత్తూరుఅర్బన్: విజయం విద్యాసంస్థలు, ఇండియన్ సైన్సు కాంగ్రెస్, పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం సంయుక్తంగా జాతీయ సైన్సు కాంగ్రెస్ సదస్సు రెండు రోజుల పాటు చిత్తూరు విజయం విద్యా సంస్థల్లో నిర్వహించారు. శనివారం మొదటి రోజు కార్యక్రమం జరిగింది. శాస్త్ర సాంకేతిక అంశాలలో మహిళల నిరంతర అభివృద్ధి అనే విషయంపై వక్తలు ప్రసంగించారు. ప్రొఫెసర్ ఆర్ రామ్మూర్తి అధ్యక్షులుగా వ్యవహరించారు. డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ ఉన్నత విశ్వ విద్యాలయాలలో మహిళల చేరిక పెరగాలని, ఉన్నత విద్యాభ్యాసం చేస్తూ శాస్త్ర సాంకేతిక రంగాలలో వారి ప్రాధన్యం పెంచుకోవాలన్నారు. మహిళలు అన్ని రంగాలలో తమ ఉనికిని చాటాలని, తద్వారా మాత్రమే మహిళాల అభ్యున్నతి వీలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయలక్ష్మి , విజయం విద్యా సంస్థల అధినేత డాక్టర్ తేజోమూర్తి సమాజంలో మహిళా భాగస్వామ్యంపై ప్రసగించారు. ఈ కార్యక్రమంలో భూపతి నాయుడు, అశోక్‌కుమార్, గంగాధర్, రాజా, సరిత, వాసుకి, కోమలా రవీంద్ర, మీరాలతో పాటు విజయం విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఘనంగా కట్టమంచి రామలింగారెడ్డి జయంతి వేడుకలు

చిత్తూరుఅర్బన్: బహుముఖ ప్రజ్ఞాశాలి, రచయిత కట్టమంచి రామలింగారెడ్డి జయంతిని పురస్కరించుకొని గురువారం చిత్తూరు నగరంలో పండ్ల పరిశ్రమ సమైక్య భవనం నందు కట్టమంచి రామలింగారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులచే నత్య పోటీలను నిర్వహించారు. ఇందులో ప్రతిభ చూపిన వారికి డిసెంబర్ 10 న జరగనున్న జయంతి వేడుకల్లో బహుమతులను ప్రదానం చేయనున్నట్లు ట్రస్టు సభ్యులు ఎం.వి శ్రీధర్ రెడ్డి తెలిపారు, చిత్తూరు పట్టణంలో పుట్టి ప్రపంచ దేశాలలో తెలుగుజాతిని ఖ్యాతింపజేసేందుకు ఆయన చేసిన కషిని విద్యార్థులకు తెలిపారు. ఆంధ్ర యూనివర్సిటీ స్థాపనకు కషి చేశారని .. అనేకమంది విద్యార్థుల భవిషత్తుకు పునాది వేశారని తెలిపారు . ఆయన పేరు చిరస్థాయిలో నిలిచే విధంగా చిత్తూరు జిల్లాకు సి ఆర్ రెడ్డి పేరు ను పెట్టడానికి అందరూ కలిసికట్టుగా కషి చేయాలని ట్రస్టు సభ్యులు ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు గోవర్ధన్ బాబీ , భాస్కర్ రెడ్డి, రాజరత్నం రెడ్డి, అరుణ శివప్రసాద్, హరికష్ణ రెడ్డి, సుందర్ రాజన్ ,బాబీ ,రాజశేఖర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలి : సిపిఎం

చిత్తూరుఅర్బన్: పట్టభద్రుల నియోజకవర్గాలు, టీచర్స్ నియోజకవర్గాల తుది ఓటర్ల జాబితాను ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఓటర్ల జాబితా బహిరంగపర్చడంలో, ఓటర్ల నమోదులో జరిగిన అక్రమాలను నివారించడానికి పూర్తి స్థాయి వెరిఫికేషన్ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు శనివారం ఒక ప్రకటనలో కోరారు. తిరస్కరింపబడిన ఓటర్ల జాబితాను ప్రకటించాలని కోరారు. దీనివల్ల వీరు అభ్యంతరాలు చెప్పడానికి, మళ్ళీ దరఖాస్తు చేసుకొనేందుకు సులభమవుతుంది. రాజకీయ ఒత్తిళ్లతో ప్రభుత్వ టీచర్ల దరఖాస్తులను పెద్దఎత్తున తిరస్కరించినట్లు చిత్తూరు, నెల్లూరు జిల్లాల నుంచి తమకు సమాచారం వచ్చిందని తెలిపారు. ఓటర్ల అప్లికేషన్లు, సర్వీసు/డిగ్రీ సర్టిఫికేట్లతోపాటు ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో వుంచాలన్నారు. దీనివల్ల అభ్యంతరాలు తెలిపేందుకు, పారదర్శకంగా వుండేందుకు వీలవుతుంది. గత ఓటర్ల లిస్టు కంటే 40శాతం అదనంగా ఓట్లు చేరాయని ఆరోపణలు వచ్చాయి. వీటిని సమగ్రంగా వెరిఫికేషన్ చేయాలని డిమాండ్ చేశారు.

పుట్టినరోజు వేడుకలో అపశృతి

విద్యార్థి దుర్మరణం

ప్రజాశక్తి - రేణిగుంట

పుట్టినరోజు వేడుకల్లో చోటు చేసుకున్న అపశృతి ఒక విద్యార్థి మతికి కారణమైంది. రేణిగుంట మండలం ఎల్లమన్నెం పంచాయతీ మర్రి గుంట సమీపంలో ఉన్న నారాయణ ఇంటర్మీడియట్ కళాశాలలో గురువారం రాత్రి లోక కళ్యాణ్ అనే విద్యార్థి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నాడు. ఈ క్రమంలో తోటి విద్యార్థులు సంబరాలు చేస్తుండగా రైల్వే కోడూరు చెందిన నవదీప్ అనే విద్యార్థి సంబరాల్లో జారి కింద పడ్డాడు. దీంతో అతని తలకు బలమైన గాయంవైంది.

వెంటనే సిబ్బంది తోటి విద్యార్థులు చికిత్స నిమిత్తం రేణిగుంట లోని ప్రైవేట్ హాస్పిటల్ తరలించగా విద్యార్థికి ఎనిమిది కుట్లు వేశారు. అక్కడ అపస్మారక స్థితికి చేరుకోవడంతో వెంటనే తిరుపతి రేణిగుంట రోడ్డు మార్గంలోని నారాయణద్రి హాస్పిటల్ కు తరలించారు. ఈ క్రమంలో సిబ్బంది విద్యార్థి నవదీప్ తండ్రి హరి నారాయణ కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. వెంటనే తండ్రి అక్కడికి చేరుకోవడంతో కుమారుడు పరిస్థితి గమనించి చెన్నై అపోలో ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున నవదీప్ మతి చెందారు. తండ్రి హరి నారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాబా రాం దేవ్‌ను అరెస్టు చేయాలి

ఐద్వా జిల్లా కన్వీనర్ భువనేశ్వరి

ప్రజాశక్తి -పలమనేరు

మహిళల ఆత్మ గౌరవం దెబ్బ తినేలా దుస్తులు లేకుండా ఉంటే ఇంకా అందంగా ఉంటారని అసభ్యకరంగా మాట్లాడిన రాం దేవ్ బాబా ను వెంటనే అరెస్టు చేయాలని ఐద్వా జిల్లా కన్వీనర్ భువనేశ్వరి తెలిపారు. ఇందుకు సంబంధించి పట్టణ పోలీస్ స్టేషన్లో సిఐ కు రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఆమె మాట్లాడుతూ...... ప్రముఖ యోగా గురువు రామ్ దేవ్ బాబా మహిళల గురించి దుస్తులు వేసుకోకపోయినా వారు బాగుంటారని పేర్కొన్నారు. మహారాష్ట్ర లోని ఠాణెలో పతంజలి యోగా పీఠం, ముంబయి మహిళల పతంజలి యోగా సమితి సంయుక్తంగా శుక్రవారం యోగా సైన్స్ శిబి రాన్ని నిర్వహించిన సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేయడం అందులోనూ మహారాష్ట్ర ఉప ముఖ్య మంత్రి దేవేంద్ర ఫడణవీస్ భార్య అమతా ఫడణవీస్ సహా పలువురు మహిళలు హాజరైన సభలో మాట్లాడటం అయన వ్యక్తిత్వం ఏ పాటిదో అర్థమవుతుందన్నారు. ఇలాంటి వారి వ్యాఖ్యలు వలన మహిళలపై మరింత దాడులు, అత్యాచారాలు పెరిగే అవకాశం లేకపోలేదని, వెంటనే అరెస్టు చేసి మహిళలకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఐద్వా పట్టణ కార్యదర్శి జయంతి,వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఊరు వాడ 'దొంగ'మద్యం

ప్రజాశక్తి- చిత్తూరు ప్రతినిధి

ప్రజాదృష్టి

జిల్లాలో ఊరూ వాడా దొంగ మద్యం విచ్చలవిడిగా పారుతోంది. 'ఇందు కలదు.. అందు కలదు..' అనే తీరులో ఎక్కడ చూసినా ఏరులైపారుతోంది. ముఖ్యంగా కర్నాటక, తమిళనాడు నుంచి పెద్ద మొత్తంలో మద్యం తరలుతోంది. ఇటీవల కాలంలో అధికార పార్టీ నాయకులే ఈ దందాలో దిగుతున్నారు. పేదలకు మద్యంపై ఉన్న పిచ్చిని వీరు సొమ్ము చేసుకుంటున్నారు. కోట్లకు పడగలెత్తుతున్నారు. మన రాష్ట్రంలో మద్యం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఇదే పొరుగు రాష్ట్రాలపైన కర్నాటక, తమిళనాడులో మద్యం ధరలు తక్కువగాఉంటున్నాయి. దీంతో ఆ ప్రాంతాల నుంచి కొందరు మాఫియా లాగా మారి విచ్చలవిడిగా మద్యాన్ని తరలిస్తున్నారు. ఒకోసారికి వంద కేసులకు రూ. లక్షకు పైగా మిగులుతోంది. దీంతో సులభంగా వచ్చే సొమ్ము కాబట్టి వీరు పోలీసుల కళ్లు గప్పి విచ్చలవిడిగా తరలిస్తున్నారు. స్తోమత ఉన్న వారు కర్టాటకకు వెళ్లి తాగడం అక్కడి నుంచి తెచ్చుకోవడం చేస్తున్నారు. సామాన్యులు మాత్రం అక్కడి నుంచి వచ్చే వారి దగ్గర నుంచి కొంచెం ఎక్కువగా పెట్టి కొనుగోలు చేసి తాగుతున్నారు. చిత్తూరు, పలమనేరు, కుప్పం, పుంగనూరు వంటి ప్రాంతాల్లో ఈ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. తాను అధికారంలోకి వచ్చాక మద్యనిషేధాన్ని అమలు చేస్తామని జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి సభలోనూ చెప్పేవారు. ఇప్పుడు దొంగ మద్యం జిల్లాలో ఏరులై పారుతోంది. రామకుప్పం మండలంలో ప్రభుత్వ దుకాణం లేదు. ఇక్కడ కర్నాటకకు సరిహద్దు కావడంతో ఈ మండలం మొత్తం దొంగ మద్యం ఏరులైపారుతోంది. కొన్ని ప్రాంతాల్లో రహస్యంగా, మరి కొన్ని ప్రాంతాలలో బహిరంగంగా సాగుతోంది. ఇలా మద్యం తాగడం వల్ల పేదల కుటుంబాలు ఛిద్రమైపోతున్నాయి. కూలీ నాలీ చేసుకునే వారు వారి సంపాదనను మొత్తం దీనికే వెచ్చిస్తున్నారు. ఇంట్లో వస్తువులు లేకపోయిన కష్టపడి సంపాదించిందంతా తాగుడుకే తగలేస్తున్నారు. అటు ప్రభుత్వ దుకాణాలు, ఇటు దొంగ మద్యం వ్యాపారుల వల్ల పేదల కుటుంబాలు బలౌవుతున్నాయి. ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో భాగంగా వెంటనే మద్యనిషేధాన్ని ప్రకటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కప్పేసిన పొగ మంచు..
ఆందోళనలో రైతులు

ప్రజాశక్తి -పాలసముద్రం: మండలంలో గతంలో కురిసిన వర్షాలకు ఎక్కడ చూసిన నీరు నిండి పోవడంతో శనివారం అన్ని ప్రాంతాల్లో పొగ మంచు కప్పేసింది. ఉదయం 8 అయినా సూర్యకిరణాలు భూమిపై పడకుండా ఉండటంతో మహిళలు ఇంటి ముందర కల్లాపు చల్లుటకు, ముగ్గులు వేయుటకు ఇబ్బందులు పడ్డారు. రోడ్డుపై వాహనాలు నడిపేవారు లైట్లు వేసుకునివెళ్లారు. అయితే ఈ పొగ మంచు రోజుకు ఎక్కువగా ఉండటంతో పండించిన పంటలు రోగాలు వస్తాయని, కంది, అనప, ప్రస్తుత సీజన్లో పూతల దశలో ఉన్నాయని, అన్నిటికి పూత రాలిపోతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు.

చంద్రబాబును కలిసిన టిడిపి నేతలు

ప్రజాశక్తి -శాంతిపురం: శాంతిపురం టిడిపి నేతలు నారా చంద్రబాబు నాయుడు, లోకేష్‌లను విజయవాడలోని టిడిపి అధినేత స్వగృహంలో కలిసి వెంగలబ్బ మాజీ సర్పంచ్ గోపాల్ కుమార్తె వివాహానికి ఆహ్వానించారు. మండల టిడిపి ప్రెసిడెంట్ విశ్వనాథ నాయుడు మండలంలోని ప్రస్తుత పరిస్థితుల గురించి క్రమంగా నిర్వహిస్తున్నట్లు గురించి చంద్రబాబు నాయుడుకు తెలియజేసారు. పార్టీ కార్యకర్తల కష్టాలను నియోజకవర్గ స్థాయిలోను కార్యకర్తల, పార్టీ బలోపేతం గురించి, గ్రామ స్థాయిలో పార్టీని బలపరచడం, నాయకులు పడుతున్న ఇబ్బందులను తెలియజేసినట్లు ప్రధాన కార్యదర్శి నాగరాజు తెలిపారు. చంద్రబాబు నాయుడు కలిసిన వారిలో పార్టీ అధ్యక్షులు విశ్వనాథ్ నాయుడు, కార్యదర్శి నాగరాజు, విజయరామి రెడ్డి(జల), నాగరాజు, గోపాల్, బసవరాజు, ఎంపీటీసీ నామాలప్ప, మండల ముఖ్య నాయకులు ఉన్నారు.

గృహ నిర్మాణం వేగవంతం చేయాలి
హౌసింగ్ డీఈ సుబ్రమణ్యం రెడ్డి

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని హౌసింగ్ డీఈ సుబ్రమణ్యం రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని తుంబాపల్లి సచివాలయం జగనన్న కాలనీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ప్రభుత్వం అందించే గృహాలను నాణ్యతతో నిర్మించు కోవాలన్నారు. దశలవారీగా లబ్ధిదారులకు ప్రభుత్వం బిల్లులు అందిస్తున్నట్లు లబ్ధిదారులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ ఎంపీడీవో శ్రీధర్, ఆర్‌డబ్ల్యు ఏఈ శ్రీధర్, హౌసింగ్ ఏఈ గుణశేఖర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నూర్ అహ్మద్, సచివాలయ సైట్ ఇంజనీర్, పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

మొబైల్ బుక్ కీపింగ్‌ను సక్రమంగా నిర్వహించాలి

ప్రజాశక్తి -పాలసముద్రం: ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం అందిస్తున్న రుణాలను పొదుపు మహిళలు సక్రమంగా వినియోగించుకోవడంతో పాటు మొబైల్ బుక్ కీపింగ్ సక్రమంగా నిర్వహించాలని ఐకెపి ఏపీఎం ఫరీద్ మస్తాన్ తెలిపారు. శనివారం శ్రీకృష్ణ భవనంలో సిసి, సంఘమిత్ర, ద్వాక్రా మహిళలకు లీడర్లకు ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏపీఎం ఫరీద్ మస్తాన్ మాట్లాడుతూ పొదుపు సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. మొబైల్ బుక్ కీపింగ్‌ను 100శాతం పూర్తి చేయాలని తెలిపారు. స్త్రీనిధి, ఉన్నతి రికవరీలను పూర్తిగా వసూలు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో సిసి చిరంజీవి, సంఘమిత్ర మురగయ్య, మంజుల, శోభ, బాలయ్య వివో లీడర్‌లు పాల్గొన్నారు.

పుట్టగొడుగులు పెంపకంపై అవగాహన

ప్రజాశక్తి -పూతలపట్టు: టిబిపిరాల్లో రైతు భరోసా కేంద్రంలో శ్రీవెంకటేశ్వర వ్యవసాయ కళాశాల అధ్యాపకులు షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక కింద పుట్టగొడుగులను పెంపకంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 25 మంది షెడ్యూల్ కులాల రైతులు, యువత ముఖ్యంగా పాల పుట్టగొడుగులు, ముత్యపు చిప్ప పుట్టగొడుగులను పెంచే విధానాన్ని ప్రదర్శన ద్వారా చూపించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అధ్యాపకులు పి.అరుణ , డా ఎం.గరివి రెడ్డి, ఎం. ప్రదీప్, ఏరువాక కేంద్రం నుండి లక్ష్మి ప్రసన్న వ్యవసాయ అధికారి మధురవాణి, రైతులు పాల్గొన్నారు.

మహిళలకు అండగా ప్రభుత్వ చట్టాలు

ప్రజాశక్తి - గంగాధర్ నెల్లూరు: సమాజంలో మహిళలకు అండగా ప్రభుత్వ పరంగా వివిధ చట్టాలు ఉన్నాయని ఐసిడిఎస్ సిడిపిఒ వినిత శ్రీ, ఏఎస్ఐ వళ్ళియమ్మ, వన్ స్టాప్ సెంటర్ ఏవో సుజాత, వేల్కూరు క్రాస్ సంస్థ డైరెక్టర్ భూపతి అన్నారు. గంగాధర నెల్లూరు మండలం తూగుండ్రం దళితవాడ వద్ద పలువురు మహిళలు, యువతలకు మహిళా చట్టాలు వాటి వల్ల ఉపయోగాలు గురించి శనివారం అవగాహన సమావేశం నిర్వహించారు. అనంతరం దళితవాడ గ్రామ వీధుల్లో ఫ్లెక్సీ చేతబట్టి ర్యాలీ నిర్వహించారు. ఐసిపిఎస్ మెంబర్స్ ప్రతిమ, కల్పన, దేవయాని, ఉమా, ఐకెపి ఎపిఎం చిరంజీవి పాల్గొన్నారు.

వసతిగృహాలను సందర్శించిన టీఎన్ఎస్ఎఫ్ నాయకులు

ప్రజాశక్తి- కార్వేటినగరం : మండలంలోని వసతిగృహాలను శనివారం టీఎన్ఎస్ఎఫ్ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా టీఎన్ఎస్ఎఫ్ చిత్తూర్ పార్లమెంట్ అధికార ప్రతినిధి కేతినేని లోకేష్ నాయుడు మాట్లాడుతూ హాస్టల్లోని సమస్యలను విద్యార్థుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ పాత భవనం కావడంతో అక్కడక్కడ వర్షం పడితే ఉరుస్తుందన్నారు. నూతనంగా హాస్టల్ భవనం నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిడి నెల్లూరు టీ.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షులు జమీర్,కార్యనిర్వాక కార్యదర్శి దేవా రెడ్డి, వినయ్, మండల అధ్యక్షులు మనీ తదితరులు పాల్గొన్నారు.

కాసా సంస్థ సహకారం మరువలేనిది

ప్రజాశక్తి - గంగాధరనెల్లూరు: కాసా స్వచ్ఛంద సంస్థ ద్వారా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతగానో కొనియాడదగి నదని ఎంపీడీవో శ్రీదేవి, డాక్టర్ దుర్గాదేవి, గిరింపేట డాక్టర్ రంగనాథం అన్నారు. కాసా సంస్థ ఆధ్వర్యంలో శనివారం గంగాధరనెల్లూరు పిహెచ్‌సి వద్ద ఆశ వర్కర్లు 47 మందికి గాను ఒక్కొక్కరికి రూ. 4వేలు విలువజేసే మెడికల్ అధికారులతో కలిసి నాలుగు రాష్ట్రాల కాసా సంస్థ కో-ఆర్డినేటర్ కరుణాకరన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ నెబిలైజర్, డయాబెటిస్ టెస్ట్, బిపి టెస్ట్, ఫీవర్ టెస్ట్‌లను తమ సంస్థ సహకారంతో ఆశా వర్కర్లకు ఉచితంగా అందజేస్తున్నామని పేర్కొన్నారు. డాక్టర్లు షర్మిల, దివ్య, సిహెచ్ఓ శ్రీనివాసులు, సూపర్వైజర్ శైల, పాలసముద్రం కాలేజీలు లెక్చరర్ సూరి తదితరులు పాల్గొన్నారు.

టైలరింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి- కార్వేటినగరం: రాస్ జన శిక్షణా సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా అందించే టైలరింగ్ శిక్షణను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రోగ్రామ్ అధికారి సుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని పద్మాసరస్సు ఎస్టీ కాలనీలో టైలరింగ్ శిక్షణపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రోగ్రామ్ అధికారి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలంటే చేతి వృత్తులు నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. అంతే కాకుండా జనశిక్షణ సంస్థ అందించే వివిధ రకాల చేతి వృత్తులను క్షుణ్ణంగా నేర్చుకున్నట్లయితే ఆ కుటుంబం ఆర్థికంగా... ఎంతో ముందుకు వెళుతుందన్నారు. చేతి వృత్తుల ద్వారా వచ్చే ఆదాయాన్ని పొదుపు చేసుకోవాలన్నారు. అనంతరం ఉచితంగా టైలరింగ్ సామగ్రిని మహిళలకు అందించారు. ఈ కార్యక్రమంలో రాధ, పద్మసరస్సు ఎస్టీకాలనీ మహిళలు పాల్గొన్నారు.

అంబేద్కర్ సేవలు దేశానికి చిరస్మరణీయం

బైరెడ్డిపల్లిలో..

ప్రజాశక్తి -బంగారుపాల్యం, యంత్రాంగం అంబేద్కర్ సేవలు దేశానికి చిరస్మరణీయమని జెడ్పీ మాజీ చైర్మన్ కుమార్ రాజా అన్నారు. శనివారం భారత రాజ్యాంగం దినోత్సవం, జాతీయ న్యాయ దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. **పూతలపట్టు:** మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పెద్దపాళ్యం నాగేంద్రబాబు అధ్యక్షుతన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల నివాళులు అర్పించారు. **కార్వేటినగరం :** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని కత్తెరపల్లి ఉన్నత పాఠశాల, ఆర్కేవీబీ పేట ఉన్నత పాఠశాలల్లో శనివారం విద్యార్థులతో కలసి కత్తెరపల్లి ఉన్నత పాఠశాల హెచ్ఎం, డీసీఈబీ సెక్రటరీ కే.హేమారెడ్డి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. అలాగే ఆర్కేవీబీ పేట ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు దేవయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందించారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలో కూడా ఎంపీడీఓ మోహన మురళీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. **శాంతిపురం:**మండల సచివాలయంలోని కేంద్రంలో ఎంపీపీ కె.వసుంధర కోదండరెడ్డి, ఎంపీడీవో ఏఎస్ హేమా మాలిని ఆధ్వర్యంలోవిద్యార్థులతో కలసి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. **వెదురుకుప్పం:** వెదురుకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పి.వెంకటరమణారెడ్డి సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు మునిరత్నం, గోపాల్, బత్తల శంకర్ ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ ప్రవేశికను ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగం పట్ల అందులోని విలువల పట్ల ఏ విధంగా ఉండాలో హక్కులు విధులు ఎలా అనుభవించాలో అవగాహన కల్పించారు. పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ డాక్టర్ ముని కృష్ణయ్య భారత రాజ్యాంగంపై పిల్లలకు క్విజ్ నిర్వహించి అందులో విజేతలైన బండి హాసిని టీంకు బహుమతులను ప్రదానం చేశారు. **కుప్పం :** బీఆర్‌డి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాత డాక్టర్ సురేష్ బాబు ఆధ్వర్యంలో ఆసుపత్రిలోని డాక్టర్లు, నర్సులు, పేషంట్ అటెండర్ల చేత రాజ్యాంగ ప్రవేశికను చదివి ప్రతిజ్ఞ చేయించారు. **నగరి :** పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి నగరి పట్టణ, రూరల్ కి చెందిన దళిత సంఘాలు, అధికార వైఎస్ఆర్‌సీపీ పార్టీ, తెదేపా పార్టీ నాయకులు, కార్యకర్తలు రాజ్యాంగ దినోత్సవం జరుపుకున్నారు. **గంగవరం:** మండల కేంద్రంలో భారత రత్న, భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రహ్లాద పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. **రొంపిచెర్ల:** భారత రాజ్యాంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టంగా అమలు చేయాలని ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు వల్లిపాగు ధనంజయ, విద్యావేత్త డాక్టర్ రఘునాథ్‌లు అన్నారు. శనివారం ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ఎదుట ఘనంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, రాజ్యాంగ ప్రతిజ్ఞ చేశారు. **ఎస్ఆర్‌పురం :** మండలంలోని కొత్తపల్లి మిట్ట జిల్లా పరిషత్ ఉన్న ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు లలిత కుమారి, ఉపాధ్యాయులు పాఠశాల ఆవరణలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలహారం వేసి నివాళి అర్పించారు.

ఎస్ఆర్‌పురంలో..

యాదమరిలో..

అనంతరం సమావేశం నిర్వహించారు. విద్యార్థులు వకృత్వ, వ్యాసరచన, చిత్రకళ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. **పలమనేరు :** కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వర్, ఐద్వా జిల్లా కన్వీనర్ భువనేశ్వరి, సిఐటియు జిల్లా నాయకులు గిరిధర్ గుప్తా ఆధ్వర్యంలో పట్టణంలోని డాక్టర్, బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. కెవిపిఎస్ డివిజన్ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, రాజా, జయంతి ,హైదర్ భాషా తదితరులు పాల్గొన్నారు. **బైరెడ్డిపల్లి:** మండల పరిధిలోని వివిధ ప్రదేశాలలో బివో సుబ్రహ్మణ్యం అధ్యక్షతన వివిధ గ్రామాల ప్రజలు చెక్‌పోస్ట్ కూడలి వద్ద డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దచెల్లారు గుంటలో విద్యార్థులచే వ్యాసరచనలు మాక్ పార్లమెంట్ నిర్వహించారు. తీర్థం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించి మండలంలోని పాఠశాల లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు **పెద్దపంజాణి:**ప్రజాసంఘాల నాయకులు, స్థానిక తహశీల్దార్ హనుమంతు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. **యాదమరి:**డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా మనమందరం కలిసి పని చేద్దాం అని పూతలపట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే ఎంఎస్ బాబు అన్నారు. శనివారం గడపగడప మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పెరియం బాడీ గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వీర్యం బాడీ పెరియం బాడీ హరిజనవాడ గ్రామాల్లో గడపగడపకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

స్వమిత్వ రీ సర్వేను పకడ్బందీగా నిర్వహించండి

సముద్రపల్లి సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

ప్రజాశక్తి -పలమనేరు: స్వమిత్వ రీ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ యం.హరి నారాయణన్ సర్వే అధికారులకు సూచించారు. శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ ట్రైనీ కలెక్టర్ వై.మేఘ స్వరూప్‌తో కలసి పలమనేరు రూరల్ మండలం జల్లిపేట రెవిన్యూ గ్రామం ముడివారిపల్లెలో జరుగుతున్న స్వమిత్వ (గ్రామ కంఠం) పనులను పరిశీలించారు. ఇందులో భాగంగా కొన్ని ఇండ్ల కొలతల్లో తేడాలు ఉండడంతో హద్దుల కొలతల్లో కచ్చితత్వం ఉండాలని గ్రౌండ్ వ్యాలిడేషన్ సరిగా చేయాలన్నారు.

మల్బరీ సాగును ప్రోత్సహించండి

అనంతరం సముద్రపల్లి సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా సిరికల్చర్ అసిస్టెంట్ ఈ ప్రాంతంలో పంటల గురించి వివరిస్తూ సముద్రపల్లికి సంబంధించి 297 ఎకరాలలో 137 మంది రైతులు మల్బరీ సాగు చేస్తున్నట్లు, పట్టుగూళ్ళను పలమనేరు, కోలార్, చింతామణి, మదనపల్లిలలో అమ్మడం జరుగుతుందని గిట్టుబాటు ధర కి.లో కి రూ.700 రావడం జరుగుతుందని, ప్రభుత్వం

ఆర్‌వైకె ద్వారా ఎకరాకు రూ.20 వేలు సబ్సిడీ ఇస్తోందని కలెక్టర్‌కు వివరించగా.. ఈ సాగు విస్తీర్ణాన్ని మరింత పెంచి రైతులకు నాణ్యమైన సాగు పద్ధతుల పై మరింత అవగాహన పెంచాలని సూచించారు.

నాడు -నేడు పనులను నాణ్యతతో పూర్తి చేయండి

కోతిగుట్ట ఎంపిపి పాఠశాలలో రూ.11.9 లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న నీటి వసతితో కూడిన మరుగుదొడ్ల నిర్మాణ పనులను త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. ఈ క్షేత్ర స్థాయి పర్యటనలో పలమనేరు ఆర్‌డిఒ రామకృష్ణా రెడ్డి, తహశీల్దార్ కుప్పుస్వామి, ఎంపిడిఓ గిరిధర్, ఎంఈఓ లీలారాణి, సర్పంచ్ చెంగమ్మజగన్ మోహన్ రెడ్డి, ఎంపీటీసీ నాగరత్నంతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మహిళలపై వివక్షను రూపుమాపాలి

ప్రజాశక్తి -కార్వేటినగరం: సమాజంలో ఆడ, మగ అందరూ సమానమేనని, లింగవివక్షత చూపడం మహానేరమని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. శనివారం వెలుగు కార్యాలయంలో ఏపీఎం విజయ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ పిల్లల పట్ల లింగవివక్షత చూపడం నేరమని, ఆడ, మగ అయినా సమానంగా పెంచాలని సూచించారు. కొడుకైన, కూతురైనా ఇద్దరికీ పుట్టిన రోజు వేడుకలను సమానంగా నిర్వహించాలని చెప్పారు. మహిళపై జరిగే హింసను అందరూ కలసి ప్రతిఘటించాలని మహిళలకు పిలుపునిచ్చారు. అనంతరం బాల్య వివాహాలు, బలమతపు వివాహాలు, గృహ హింసలు వంటి వాటిని కలసి వ్యతిరేకిస్తామని మహిళలచేత ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మోహన మురళీ, మహిళా పోలీసులు, అంగన్వాడీ సిబ్బంది, ఆశావర్కర్లు పలువురు పాల్గొన్నారు.

రొంపిచెర్ల: సమాజంలో మహిళలపై జరుగుతున్న వివక్షతను రూపుమాపాలని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి అన్నారు. ఆయన శనివారం మండల స్త్రీశక్తి కార్యాలయంలో జరిగిన మహిళలపై వివక్షత కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను ఎవరూ చిన్న చూపు చూడరాదన్నారు. మహిళలపై లైంగిక దాడులు చేయడం మానుకోవాలన్నారు. గ్రామాల్లో బాలికలకు వివాహాలు

అవగాహన ర్యాలీలో ఎంపీపి లతబాలాజీ

చేస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయశేఖర్, ఏపీఎం బ్రహ్మానంద రెడ్డి, సర్పంచ్ ఇబ్రహీం ఖాన్, సీసీలు వెంకట నారాయణ స్వామి, రమణా రెడ్డి, స్వయం సహాయక సంఘాల లీడర్లు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి వైద్యాధికారి ఆదేశానుసారం పి.సావిత్రి హెల్త్ ఎడ్యుకేటర్ బైరెడ్డిపల్లి మహిళా మండల సమాఖ్యలో శనివారం లింగ వివేక్షతకు ఇక ముగింపు అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో లింగ వివక్షతపై అవగాహన కల్పించారు. చిన్న వయసులో పెళ్లి చేయుట వలన కలిగే నష్టాల గురించి వివరించారు. ఏపీఎం లలిత, సీసీలు వసంత, లక్ష్మయ్య బాబు అంగన్వాడి సూపర్‌వైజర్, శారద, ఆశా వర్కర్లు, జయమ్మ, రాజేశ్వరి, మోదీనా పాల్గొన్నారు.

రాజ్యాంగ వ్యతిరేక పాలన రాజ్యమేలుతోంది

మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి

ప్రజాశక్తి- గంగవరం: రాష్ట్రంలో రాజ్యాంగ వ్యతిరేక పాలన రాజ్యమేలుతుందని మాజీ మంత్రి అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై ఆయన స్పందిస్తూ ఓ ప్రకటనలో తెలియజేసారు. నాడు ఎన్నో కష్టాలు పడి ఫ్రీడమ్ ఫైటర్స్ నిర్మించిన వ్యవస్థలను నేడు జగన్ రెడ్డి విధ్వంసం చేస్తున్నారన్నారు. ఏపీలో ప్రజాస్వామ్యం పరిహాసం అయిందని, జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజా స్వామ్య వ్యవస్థలో ప్రజాస్వామ్యం అనే పదానికి అర్థమే మారిపోయిందన్నారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాలరాసి, అనైతికమైన, ప్రజాస్వామిక విధానాల ద్వారా ప్రజల గొంతుకులను అణచివేయాలని వైకాపా ప్రభుత్వం కుట్ర పన్నిందని, జగన్ పాలనలో హింస రాజ్య విధానంగా మారిందన్నారు.

గంగాధర నెల్లూరు: ఆంధ్రరాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూల్ ఆఫ్ లా అమలు కావడం లేదని నియోజకవర్గ టిడిపి కో-ఆర్డినేటర్ భీమనేని చిట్టిబాబు నాయుడు ఆరోపించారు. రాజ్యాంగ దినోత్స వంలో భాగంగా గంగాధరనెల్లూరు టిడిపి కార్యాలయం నుండి ఎంపీడీవో ఆఫీస్ అంబేద్కర్ విగ్రహం వరకు పలువురు టిడిపి నేతలు కార్యకర్తలతో ర్యాలీగా తరలి వచ్చారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి చిట్టి బాబునాయుడు గజమాల సమర్పించి అదేవిధంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి పై ఉన్న పలు కేసుల వివరాలు తో కూడిన వినతిపత్రాన్ని అంబేద్కర్ విగ్రహానికి విన్నవించారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-రామకుప్పం: మండల పరిధిలోని 89 పెద్దూరు గ్రామంలో అనుమానాస్పదలో వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఎలుమలై(32)అనే వ్యక్తి అనుమానస్పదంగా మృతి చెందాడని భార్య పవిత్ర పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె పిర్యాదు మేరకు శనివారం ఉదయం యధావిధిగా కూలి పనులకు గాను చింతామణికి వెళ్లామని అక్కడ పనిచేస్తున్న సమయంలో సమీపంలో వున్న ఎస్.గొల్లపల్లి శివగామి అను ఆమె తమకు ఫోన్ చేసి 'మీ భర్తను ఎలుమలైను నేను, పాల డైరీ మురుగేశ్ కలిసి చంపేశామని వచ్చి మీ భర్తను తీసుకు వెళ్ళాలని ఫోన్లో మాట్లాడారన్నారు. హుటాహుటిన పనుల నుండి సంఘటనా స్థలానికి చేరుకునే లోపు నా భర్తను ననియాల నుండి ఎస్ గొల్లపల్లి రోడ్డులో ఉన్న అవ్వమ్మ గుడి వద్ద అడవిలో ఆటో ద్వారా తరలించి కాల్చి వేయడానికి ప్రయత్నించారు. గ్రామస్తులు చూడటంతో ఆటోలో వచ్చిన శివగామి, మురుగేష్ ఆటోను అందులో వున్న బాడీని వదిలిపారిపోయారు. నా భర్తకు మురుగేష్‌కు గతంలో రెండు సార్లు గొడవలు జరిగాయి ... నా భర్త పై కక్ష్య కట్టి ఇంతటి దారుణానికి పాల్పడి చంపిన వీరిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుని న్యాయం చేయాలి' అని ఫిర్యాదులో పేర్కొన్నారు. రామకుప్పం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వాహనాల వేలం ద్వారా

రూ. 4 లక్షల 48 వేలు ఆదాయం

ప్రజాశక్తి -పుంగనూరు: మద్యం అక్రమ రవాణాలో పట్టుబడ్డ ద్విచక్ర వాహనాలు వేలం వేయుగా 4 లక్షల 48 వేలు ఆదాయం వచ్చిందని ఎస్ ఈబి ఇన్‌స్పెక్టర్ సీతా రామిరెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పుంగనూరు ఎస్ఈబి స్టేషన్ పరిధిలో 28 వాహనాలకు వేలం నిర్వహించగా 27 వాహనాలు అమ్ముడుపోయాయని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర 2,33,700 గాను జీఎస్టీతో కలిపి రూ.4, 48,000 ఆదాయం వచ్చిందని ఆయన చెప్పారు.

29న ద్విచక్రవాహనాలు వేలం

ప్రజాశక్తి-కార్వేటినగరం: అక్రమంగా సారా తరలిస్తూ ఎక్సైజ్ అధికారుల దాడుల్లో పట్టుబడిన ద్విచక్రవాహనాలను ఈ నెల 29న వేలం వేయడం జరుగుతుందని ఎక్సైజ్ సీఐ నాగరాజు తెలిపారు. శనివారం ఎక్సైజ్ కార్యా లయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమా వేశంలో సీఐ మాట్లాడుతూ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని పాలసముంద్రం, శ్రీరంగ రాజ పురం, కార్వేటినగరం, వెదురుకుప్పం మండ లాల్లో అక్రమంగా సారా తరలిస్తూ ఎక్సైజ్ అధికారుల దాడుల్లో పట్టుబడిన 29 ద్విచక్ర వాహనాలను ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరోఆదేశాల మేరకు బహిరంగ వేలం వేయడం జరుగు తుందన్నారు. ఆసక్తి కలిగిన వారు 29 ఉద యం 10 గంటలలోపు ముందస్తు ధరావత్తు చెల్లించి వేలం పాటలో పాల్గొన వచ్చున్నారు.

జగనన్న కాలనీ పనులు పరిశీలన

ప్రజాశక్తి- శాంతిపురం : హౌసింగ్ డే కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని రాళ్ళబూదుగూరు గ్రామ పంచాయతీ జగనన్న కాలనీని ఎంపీడీవో హేమమాలిని సందర్శించారు. అక్కడ జరుగుతున్న పనులను హౌసింగ్ ఏఈతో కలిసి పరిశీలించారు. లబ్ధిదారులు పనులను సకాలంలో పూర్తి చేయాలని తెలియజేశారు. కాలనీకి సంబంధించిన మౌలిక వతులను రోడ్డు, డ్రైనేజ్ వ్యవస్థకు సంబంధించి పనులకు ప్రతిపాదనలు తయారుచేసి పంపాలని సంబంధిత అధికారులకు ఎంపీడీవో తెలియజేశారు. హౌసింగ్ ఏఈ సతీష్ కుమార్, కో -ఆప్షన్ సభ్యులు నిసార్, గ్రామసర్పంచ్ లక్ష్మీ, మురుగేష్, పంచాయతి కార్యదర్శి వనిత, స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి మండలాధ్యక్షుడి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి -రామకుప్పం: రామకుప్పం మండల టిడిపి అధ్యక్షుడు ఆనందరెడ్డి జన్మదిన వేడుకలు పార్టీ నేతలు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. శనివారం మండల పార్టీ కార్యాలయంలో భారీ ఎత్తున కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఆనంద రెడ్డికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి శాలవాకప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మునస్వామి, సీతాపతి, రామ్మూర్తి, బాలరాజు, మంజునాథ్, పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెట్టును ఢీకొన్న కారు- తప్పిన పెనుప్రమాదం

ప్రజాశక్తి - ఎస్ఆర్‌పురం : మండలంలోని 49 కొత్తపల్లిమిట్ట చిత్తూరు పుత్తూరు జాతీయ రహదారి జెర్సీ పాల డైరీ వద్ద ఘటన చోటుచేసుకున్నది. ఈ సందర్భంగా ఎస్ఐ షేక్షావలి కథనం మేరకు చెన్నైకి చెందిన జమల్, జోఫ్గర్, కౌశిక్, కుటుంబ సభ్యులతో పలమనేరులో విరూపిక్షాపురం గ్రామానికి పక్షవాతం మందు కోసం వెళుతుండగా 49కొత్తపల్లి మిట్ట జెర్సీ డైరీ వద్ద పొగ మంచు కారణంగా కారు చెట్టును ఢీకొనడం జరిగింది. ఈ ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు, ముగ్గురికి స్వల్పగాయాలతో బయటపడ్డారు. స్థానికులు సాయంతో బాధితులను 108 వాహనం ద్వారా చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థినితో అసభ్యంగా.. ప్రవర్తించిన యువకుడు అరెస్టు

ప్రజాశక్తి-వెదురుకుప్పం : మండల కేంద్రంలో ఓ ప్రైవేటు పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని (15)పట్ల అసభ్యంగా ప్రవర్తించి, చెయ్యి పట్టుకుని లాగిన యువకుడిని శనివారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని సెల్ ఫోన్, అతను ఉపయోగించిన బుల్లెట్ వాహనం స్వాధీనం చేసుకున్నారని స్థానికులు, ఆ పాఠశాల ఉద్యోగులు తెలిపారు. ఆ యువకుడిది వెదురుకుప్పం మండలం బ్రాహ్మణపల్లె పంచాయతీ గొల్లపల్లి. కాగా, బస్టాండ్, పాఠశాల క్రీడా మైదానంలో అసభ్యంగా ప్రవర్తిస్తున్న వారిపై పోలీసులు నిఘా పెంచాలని కోరుతున్నారు..?! అరెస్టు విషయాన్ని పోలీసులు ధ్రువీకరించాల్సి ఉంది. ఇద్దరు మైనర్లే నని సమాచారం.

గంజాయి కేసులో వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి -పలమనేరు : గంజాయి అక్రమ కేసులో ఓ వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్ల పలమనేరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. అందుకు సంబంధించిన అరెస్టును శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. వివరాలు ఇలా ఉన్నాయి. కడపకు చెందిన వ్యక్తి పలమనేరుకు వచ్చి గంజాయి అమ్ముటకు సిద్ధంగా ఉన్నాడనే సమాచారంతో పలమనేరు మండల తాహాశీల్దారు కుప్పస్వామి, ఎస్ఐ నాగారాజు, స్టేషన్ సిబ్బందితో కలసి ఓ వ్యక్తి చేతిలో ఒక చిన్న బ్యాగులో గంజాయిని పెట్టుకొని అమ్ముటకు సిద్ధంగా ఉండగా అతన్ని పట్టుకున్నారు. విచారించగా కడప జిల్లా, చిన్నచౌక్, భాగ్య నగర్ కాలనీకి చెందిన యారవ మల్లికార్జున ఏ.మల్లికార్జున రెడ్డి ఏ.బాబాయ్, వయస్సు 47 సం.రాలు, తండ్రి పేరు లేట్ యారవ వెంకటపతిగా తెలిసిందన్నారు. అతని వద్ద ఉన్న ఒక కిలో గంజాయిని స్వాధీన పరుచుకొని రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు

గ్రామసభ ద్వారా ఉపాధి హామీ పనులు గుర్తింపు

ప్రజాశక్తి-పెద్దపంజాణి: గ్రామసభ ద్వారా ఉపాధిహామీ పనులను గుర్తించాలని కోగిలేరు సర్పంచులు రమేష్ బాబు అన్నారు. శనివారం కోగిలేరు సచివాలయంలో ఉపాధిహామీ పనుల గుర్తింపుపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ బాబు మాట్లాడుతూ 2023-2024 ఆర్థిక సంవత్సరానికి ఉపాధిహామీ పథకం కింద చేపట్టనున్న పనులను గ్రామసభ ద్వారా గుర్తించడం, అలాగే గ్రామాల అభివృద్ధికి ఉపాధిహామీ పథకం ద్వారా ఏయే పనులు చేపట్టాలనే ప్రణాళికలు తయారు చేసి ఆ పనుల మంజూరుకు జిల్లాస్థాయి అధికారులకు ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు. కావున రైతులు, కూలీలు ఉపాధిహామీ పథకం కింద చేపట్టాల్సిన పనులను గ్రామసభ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే రైతులు వ్యవసాయ పొలాల్లో ఉపాధిహామీ పథకం కింద పండ్లతోటల పెంపకాలు చేపట్టవచ్చని ఆసక్తి వున్న రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పంచాయతీ కార్యదర్శి గణపతి, టీఏ పల్లవి, సచివాలయ సిబ్బంది, పలువురు రైతులు, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

ఆరోగ్య సిబ్బందికి యాప్‌లపై అవగాహన

ప్రజాశక్తి -యాదమరి: మీజల్స్, రూబెల్లా డ్రాప్ అవుట్ సర్వేను పకడ్బందీగా చేపట్టి వారికి వాక్సినేషన్ వేయించాలని యాదమరి వైద్యాధికారిణి డాక్టర్ సురేఖ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణలు సిబ్బందిని ఆదేశించారు. శనివారం ఉదయం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షేత్రస్థాయి సిబ్బందికి పలు యాప్‌ల పై అవగాహన కల్పించారు. ప్రధానంగా గర్భవతుల నమోదు, చైల్డ్ రిజిస్ట్రేషన్, అభయ లింకింగ్, లెప్రసి సర్వే తదితర అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్‌లో నిర్మలమ్మ, లక్ష్మీపతి, ఎంఎల్‌హెచ్‌పిలు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

యూత్ ఫెస్టివల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

ప్రజాశక్తి -వెదురుకుప్పం: డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ వెల్ఫేర్ అండ్ కల్చరల్ అఫైర్స్ శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ, తిరుపతి వారు2022 సంవత్సరానికి గాను విశ్వవిద్యాలయం ప్రతిష్టా త్మకంగా నిర్వహిస్తున్న యూత్ ఫెస్టివల్ శనివారం ఎస్వీ ఆర్ట్స్ బ్లాక్ ఆడిటోరియంలో ఘనంగా ప్రారంభమైంది. కార్యక్రమాన్ని యూనివర్సిటీ రెక్టార్ ప్రారంభించారు. డాక్టర్ వైయస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి వివిధ కేటగిరిలో యూనివర్సిటీకి సెలెక్ట్ అయిన విద్యార్థులు గ్రూప్ సాంగ్స్ కె.పూజ వై.నెహా, బి.కల్పన. సోలో సాంగ్స్ విభాగంలో జి.గౌరీ, ఎస్.స్నేహ, క్విజ్ విభాగంలో ఏ. సతీష్, సి.చందు, సి. నారాయణ, పెయింటింగ్ విభాగంలో టి.గుణశేఖర్, కె.లోకేష్, బంక బొమ్మల తయారీ విభాగంలో ఏ.సతీష్, డాన్స్ విభాగంలో కె.విష్ణువర్ధన్, సి.చందు, విద్యార్థులు సెలెక్ట్ అయినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అన్నపూర్ణ శారద ప్రకటించారు. సెలెక్ట్ అయిన విద్యార్థులను కళాశాల కల్చరల్ కో-ఆర్డినేటర్ డా. కె. భీమ మోహన రావు ఎస్వీ యునివర్సిటీలో రెండు రోజుల కార్యక్రమానికి పై అన్నీ విభాగాల్లో విద్యార్థులతో పాల్గొన్నారు. శ్రీనివాస ఆడిటోరియంలో సాంగ్స్, ఆర్ట్స్ బ్లాక్ ఆడిటోరియంలో క్విజ్, అన్నమయ్య భవన్ లో పెయింటింగ్ కార్య క్రమాలలో విద్యార్థులు పాల్గొనీ ప్రతిభ చూపారు. మొదటి సారి కళాశాల నుండి యూనివర్సిటీకి వెళ్ళినా విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. యూనివర్శిటీ పరిధిలో ఉండే కలశాలలు పాల్గొన్నాయి.

దీర్ఘకాలిక రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి -శాంతిపురం: దీర్ఘకాలంగాఉన్న రెవెన్యూ సమస్యల పరిష్కారం కోరుతూ శాంతిపురం మండల ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులు శనివారం కుప్పం ఆర్డీవో శివయ్యను కార్యాలయంలో కలిశారు. దీర్ఘకాలంగా పరిష్కారం కానీ సమస్యలను తీర్చేందుకు చొరవ చూపాలని కోరారు. మండల పరిధిలో కర్ణాటక వాసుల ఆధీనంలోని అసైన్డ్ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరారు. ప్రతి సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా తహశీల్దార్, రెవెన్యూ సిబ్బంది కార్యాలయంలో అందుబాటులో ఉండేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. కోర్టు కేసుల కారణంగా ఆగిపోయిన జగనన్న కాలనీల విషయంలో తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కేసులు త్వరగా పరిష్కారమయ్యేలా చూడాలని కోరారు. మండల కేంద్రమైన శాంతిపురంలో గ్రామకంఠం భూముల వివరాలను నిగ్గుతేల్చాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆర్డిఓ ఆయా సమస్యల పరిష్కారానికి సత్వరం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోదండరెడ్డి, జెడ్పిటిసి శ్రీనివాసులు, మండల పార్టీ అధ్యక్షుడు బుల్లెట్ దండపాణి, వైస్ ఎంపీపీ పట్టాభి, శ్రీరాములు, చంగమరాజు, విజయ్ కుమార్, మురుగేష్, కృష్ణ, మంజునాథరెడ్డి, గంగాధరం, పాల్గొన్నారు.

IN THIE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE : PUTTUR.

I.A.No.2448 /2022
O.S.No. 126 /2012

Between
G. Subramanyam Naidu. **...Petitioner/plaintiff.**
And
K. Nagamma and others.
...Respondents/Defendants.

NOTICE TO PROPOSED RESPONDENTS No.9 AND 10.

To,
R9. P. Rekha, D/o Late. P. Narasimhulu Naidu,W/o Pavankalyan.
R10. P. Geetha, D/o Late. P. Narasimhulu Naidu,W/o Lokesh.
No.9 and 10 are residing at Papireddypalle @ Eguva Ripunjaya Raja Puram village & post, S.R. Puram Mandal, Chittoor district.
Madams,

Please take notices that the petitioner/plaintifif filed the above I.A.No.2448/2022 to implead you and others as legal heirsand legal representatives of deceased P. Narasimhulu Naidu in the above suit as defendants 9 & 10. The said I.A. was posted to 30-11-2022 for your appearance in the above I.A. If you have got any objections you may appear on 30-11-2022 at 10.30 A.M. either in person or through your counsel and file your objections. In the event of your failure, the matter will be decided exparte.
Hearing: 30-11-2022.

K. PURUSHOTHAM, M.A., B.L.,
Advocate for Petitioner/Plaintifif.